మానవత్వమా! మన్నించు!

రాజారాం

సూర్యుడు పడమటి తల్లి ఒడిలోకి ఒదిగిపోతున్నాడు. క్రమంగా సంధ్యా చీకట్లు అలుముకుంటున్నాయి. దట్టమైన అడవి. చుట్టూ ఎత్తైన కొండలు. ఆ మధ్య నుండి నల్లని త్రాచులాగా సాగిపోతున్న రోడ్డు. చీకటి అవుతున్న కొలదీ నిర్మానుష్య మవుతున్నదా ప్రదేశం. అల్లంత దూరం నుండి శరవేగంతో వస్తున్నదో మోటారు సైకిల్. చీకట్లు అలుముకుంటున్న కొలది వాతావరణం గంభీరంగా తయారవు తున్నది. ఎంత చీకటయినాసరే ఈ రాత్రికి ఇంటికి చేరాలనే పట్టుదలతో ప్రయాణిస్తున్నాడు శేఖర్.

ఒక్కసారిగా బ్రేక్‌వేసి వెనుదిరిగి చూశాడు శేఖర్. ఆ చీకట్లో తను వెళ్లవలసిన దారిని దాటాడు. అతని గ్రామానికి వెళ్లాలంటే ఆ మెయిన్ రోడ్డు నుండి చీలిన పిల్ల రోడ్డు గుండా వెళ్లాలి. తమ్ముడికి సీరియస్‌గా ఉందని, వెంటనే వచ్చి పట్నం తీసిక వెళ్లాలని టెలిగ్రాం అందడంతో హుటాహుటిని బయలు దేరాడు శేఖర్. బైక్‌ను వెనుకకు త్రిప్పి పిల్ల రోడ్డు గుండా సాగిపోతున్నాడు అతను. ఆకాశం మేఘావృతమై, ఏ క్షణాన్నైనా వర్షము కురిసేలాగుంది. మట్టి రోడ్డు అవడం మూలానా రోడ్డంతా గతుకులుగా ఉంది. గత రెండు మూడు రోజుల నుండి వర్షాలు పడుతున్నందున రోడ్డంతా బురదగా ఉంది. హెడ్ లైట్ కాంతి సరిగ్గా లేనందున తన ముందున్న గోతిని గమనించక వాహనంతో సహా గోతిలోకి దిగబడిపోయాడు శేఖర్.

"ఛ! ఈ తొందరలో ఇదొకటి! ఎప్పుడూ ఇంతే!" తనలో తాను గొణుక్కున్నాడు శేఖర్. "కొంపదీసి ఇంజన్ ఏమయినా ట్రబుల్ ఇవ్వదు కదా! ఒకవేళ అలా ఇంజన్ ట్రబుల్ ఇస్తే....? ఈ అడవిలో ఒంటరిగా...." ఆ భావన రాగానే శేఖర్ ఒళ్ళు జలదరించింది. చుట్టూ ఉన్న దట్టమైన, ఎత్తైన వృక్షాలు, ఆ చీకట్లో నల్లగా దయ్యాలలాగా ఊగుతూ కనబడు తున్నాయి. ఏదో చప్పుడు అవడంతో ప్రక్కకు చూశాడు శేఖర్. ఏవో నల్లని ఆకారం అతని వైపే వస్తున్నది. అది దగ్గరవుతున్న కొలదీ శేఖర్‌లో భయం ఎక్కువ కాసాగింది. "ఖచ్చితంగా అది ఎలుగే! ఇప్పుడేమి చేయాలి? దీని నుండి ఎలా తప్పించుకోవడం? చేతిలో కనీసం ఒక కర్ర అయినా లేదే!" అని అనుకుంటూ మోటార్‌బైక్‌కు ఆ వైపున చేరి తచ్చాడసాగాడు. భయంతో ముడుచుక పోతున్నాడు శేఖర్. ఇంతలో వికృతంగా అరుస్తూ శేఖర్‌పై పడిందా ఎలుగు. వాహనానికి అవలి వైపున శేఖర్, ఈవలి వైపున ఎలుగు. శేఖర్ ప్రాణాలు గాలిలో తేలియాడు తున్నాయి. వాహనాన్ని వదిలి పరుగెడుదామంటే, చుట్టూ దట్టమయిన అడవి. దానికి తోడు బురద, ముళ్ల పొదలు. ఎలుగుబారి నుండి తప్పించుకోవడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాడు శేఖర్. తలమీద, భుజం మీద గాయాలయ్యి రక్తం కారుతోంది. ఒక్కసారిగా భయంకరంగా అరుస్తూ ప్రక్కనున్న ఆకారం మీద పడిందా ఎలుగు. శేఖర్‌కు అంతవరకే గుర్తు. తిరిగి అతనికి స్పృహ వచ్చేసరికి అతను ఓ గుడిసెలో ఉన్నాడు. భారంగా కళ్లు తెరిచాడు. తలమీద అయిన గాయం చాలా నొప్పెడుతోంది. బాధగా మూలిగాడు. చేతికి, తలమీద ఏదో పసరు పూసి ఆకుతో కట్టు కట్టారు.

"దాహం" అంటూ ప్రక్కకు తిరగబోయాడు. ఒళ్లంతా నొప్పులు. కదల లేక పోయాడు.

"నీళ్లా దొరా!" అంటూ దగ్గరగా వచ్చిందామె.

"ఆఁ!" అంటూ కళ్లు తెరిచాడు.

నీళ్ల ముంతతో వచ్చింది ఆమె. చేయూత నిచ్చి కూర్చొ బెట్టింది. ఆ గుడ్డి దీపపు వెలుతురులో అతనికి స్పష్టంగా కనిపించినవి ఆమె కళ్లే! క్షణం సేపు అతని కళ్లు ఆమె కళ్లతో కలిశాయి. "ఏం దొరా! అలా సూత్తుండావు! ఇంద ఈ నీళ్లు తీసికో, నేను ఎల్లి పాలు తీసికొస్త. కాసిన్ని పాలు తాగితే పాణం నిమ్మల పడతది. నొప్పిగా ఉందా దొరా! చెట్టు ఆకుతో కట్టు కట్టినంగా దొరా! తెల్లారేకల్లా నొప్పి తగ్గుతాది. ఇక్కడ మీకేం భయం లేదు దొరా! హాయిగా పడుకో దొరా!" అంటూ అక్కడి నుండి వెళ్లిందామె. శేఖర్ ఆ నులక మంచం మీద పడుకున్న మాటేగాని నిద్ర అతని ఛాయలకు రావడం లేదు. ఒకవైపు గాయాల నొప్పి శారీరకంగా బాధ పెడుతూ ఉంటే, ఒక వైపు హృదయం కెలుకుతూ మానసికంగా బాధ పెడుతోంది. అతని మనసంతా గజిబిజిగా తయారయ్యింది. అతని కళ్ల ముందు దాదాపు సంవత్సరం క్రితం జరిగిన సంఘటన మెదిలింది. మనసు గతంలోకి వెళ్లింది.

* * * *

శేఖర్ ఆ పట్టణంలో బి.ఏ. చదువు తున్నాడు. ఫైనల్ ఇయర్ కావడం వల్ల చాలా కష్టపడి చదువు తున్నాడు. క్లాస్ తేవాలని అతని పట్టుదల. అతనికి ఏ రకమయిన ఇబ్బందులు లేవు. డబ్బు పుష్కలం. అలా అని అతడు ఎలాంటి దుర్వ్యసనాలకు లోనుకాలేదు. తనకున్న దానిలో కొంత ప్రక్కవానికి పెట్టాలనే మనస్తత్వం అతనిది. అందుకే అతనంటే అందరూ ఇష్టపడతారు. మరుసటి రోజు ఎకనామిక్స్ ఎగ్జామ్ ఉన్నందున రాత్రి చాలా ప్రొద్దుపోయే వరకు చదివాడు. రాత్రి పన్నెండు గంటలు కావస్తోంది. టీ త్రాగి వద్దామని రూమ్‌కి తాళం వేసి బయటికి నడిచాడు శేఖర్. దగ్గర్లో ఉన్న బస్ స్టాండ్‌లోని టీస్టాల్ వైపుకి వెళుతున్నాడు అతను. దాదాపు బస్‌స్టాండ్ అంతా నిర్మానుష్యంగా ఉంది. కొంత మంది జనం ప్లాట్‌ఫామ్ మీద నిద్రపోతున్నారు. నేరుగా క్యాంటీన్‌లోకి నడిచాడు శేఖర్. టీ త్రాగుతూ తనకు కొద్ది దూరంలో ప్లాట్‌ఫామ్ మీద కొందరు కుర్రాళ్లు చేస్తున్న అల్లరిని గమనిస్తున్నాడు. వారు ఆమె చుట్టూ చేరి ఏదో మాట్లాడు తున్నారు. ఆమె దిక్కుతోచక అటూ ఇటూ చూస్తోంది. ఆమెను ఏదో అల్లరి చేసేటట్లున్నారు వాళ్లు. బిల్లు చెల్లించి లేచాడు శేఖర్. శేఖర్ వాళ్ల దగ్గరకు చేరగానే ఇబ్బందిగా అతని వైపు చూస్తూ ప్రక్కకు తప్పుకున్నారు ఆ కుర్రాళ్లు. శేఖర్‌ని చూడగానే ప్రాణం లేచివచ్చినట్లయ్యింది ఆమెకి. అతని కళ్లలోకి కృతజ్ఞతా భావంతో చూసింది.

"ఎక్కడికి వెళ్లాలి?" ప్రశ్నించాడు శేఖర్.

చెప్పింది ఆమె.

"నీ వొక్కదానివే వచ్చావా? మీ వాళ్లు ఎవరు రాలేదా?"

"వచ్చింద్రు. కాని అల్లగూడేం సాయంత్రేల యెల్లిపోనారు. నానేమో సినమా సూసి పది గంటల బస్సు కెల్దమనుకొన్న దొరా! ఈ బస్సేమో ఇయ్యాల రాలేదు! నాకేమో భయంగా ఉంది" అంటూ శేఖర్ వైపు దీనంగా చూసింది ఆమె.

"నాతో వస్తావా?"

"వస్తా!" అంటూ అతన్ని అనుసరించిందామె.

ఇంటికి చేరారిద్దరు. "ఏమయినా అన్నం తింటావా? అదిగో చూడు! ఆ గదిలో తినేటందుకు అన్నీ ఉన్నాయి తిను" అంటూ ముందు గదిలోకి వచ్చి కూర్చున్నాడు అతను.

బెదురు బెదురుగా చూస్తూ తన ముందు అతను లేకపోవడంతో ఆకలితో ఉన్నది కాబోలు గబాగబా తినేసింది.

"ఎవరో! ఇతను! ఎంత మంచోడు! కాకపోతే ఇంటికి తీసికొచ్చి అన్నం పెడతడా? ఎంతయినా పెద్దోళ్ల గుణం పెద్దోళ్లదే!" అని తనలోనే అనుకుంది.

మెల్లగా ఆ గది నుండి శేఖర్ ఉన్న గదిలోకి వచ్చి గోడకు వొరగా నిలబడింది. గాజుల సవ్వడి అవడంతో తలెత్తి చూశాడు శేఖర్.

"ఏం! తిన్నావా? సరిపోయిందా?"

"ఆఁ!" అంటూ తలూపింది. ఇంత రాత్రేల సదువుతూ ఉంద్రు. పెద్ద సదువులు చదివితే ఇట్టాగే సదవాలా దొరా!"

ఆ ప్రశ్నకు ఏం జవాబు చెప్పాలో శేఖర్‌కి తోచలేదు. ఆమె వైపు చూస్తూ ఉండి పోయాడు. ఆమె కళ్ళలోని అమాయకత, ఒక రకమయిన వింత ఆకర్షణ అతన్ని ఓ క్షణంసేపు స్తబ్దున్ని చేశాయి. ఆ ట్యూబ్ లైట్ వెలుతురులో అప్పుడే దిగివచ్చిన వనదేవతలా ఉందామె. విరిసీ, విరియని పుష్పంలా, పరిమళాలు వెదజల్లే పారిజాతంలా ఉందామె.

"ఆఁ!".... అవును ఇలాగే చదవాలి అంటూ జవాబిచ్చాడు. నీకు నిద్ర వస్తుంది కాబోలు. చూడు! ఆ మధ్య గదిలో చాప ఉంది పరుచుకొని పడుకో" అంటూ అటు వైపు చూపించాడు శేఖర్.

"అలాగే" అంటూ మధ్య గదిలోకి వెళ్ళింది. పడుకున్న కాసేపట్లోనే మంచి నిద్రలోకి, జారిపోయిందామె.

శేఖర్ చదువుతున్నాడన్న మాటేకాని తలకేమి ఎక్కడం లేదు. ఏదో లోపం ఉంది తనలో. అతని మనసులో ఏదో వికారం చోటు చేసి కొంటోంది. మనసును అదుపులో పెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నాడు అతను. కాని మానసిక పోటీ అధికం కాసాగింది. జీవితంలో కొన్ని కొన్ని మధురమయిన అనుభూతులు, అనుభవాలు ఒకసారి జారవిడిచితే తిరిగి రావు అని అతని మనసు వత్తిడి చేస్తోంది. అందుబాటులో ఉన్న అందాలను అందుకోవడంలో తప్పు లేదని ప్రేరేపిస్తున్నది అతని అంతరాత్మ.

మనసంతా చికాకుగా తయారయ్యింది. రాత్రి రెండు గంటలు కావస్తోంది. ఓ వైపు అతని మనసు తప్పు చేస్తున్నావని హెచ్చరిస్తున్నా, అతని అడుగులు మధ్య గదిలోకి పడ్డాయి. ఆమె మంచి నిద్రలో ఉంది. పచ్చని వన్నెలతో ఆమె శరీరచ్ఛాయ మిలమిలా మెరిసి పోతోంది. ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ఆమె ఎత్తులు ఎగిరెగిరి పడుతున్నాయి. ఆ వయసు పొంగులను దాయలేక దాస్తున్నదా అన్నట్టుంది ఆమె బిగుతయిన జాకెట్టు. పమిట స్థానం తప్పడంతో మరింత పిచ్చెక్కించేట్టుగా ఉందామె పరువం. శేఖర్‌లోని "వయసు" ఒక్కసారిగా మేల్కొంది. అతనిలోని విశక్షణా శక్తి నశించి-పోతోంది. అతని కళ్ళ ముందు ఆమె నగ్న రూపం మెదలాడుతోంది. అతనిలో అంతవరకు దాగిఉన్న మానవత్వం చోటున్నే దానవత్వం చోటు చేసికొంది. ఒక్కసారిగా ఆమెను చుంబించాడు. తనకు కలిగిన స్పర్శతో మెల్లగా కళ్ళు తెరిచిందామె.

ఆమె నిద్ర పటాపంచ లయ్యింది. శేఖర్ కళ్ళు కామపుపొరలతో భైర్లు కమ్మాయి.

"ఏంటి దొరా! తమరేనా ఇలా సేత్తా వుండారు? దేముడి లాంటోళ్ళు!"

అతని కేమి వినిపించడం లేదు.

ఆమె అమాయతకు దీనత్వం చోటు చేసికొంది. ఆ కళ్ళలోని వింత ఆకర్షణ భయం మాటున దాగి బిక్కు బిక్కు మంటోంది. అసహాయంగా చూస్తూ ఉండి పోయింది. అతని కౌగిలిలో నలిగి పోతోంది. ఆ క్షణికోద్రేకం చల్లారేవరకు అతని బిగి కౌగిలిలో ఇమిడి పోయిందామె. తెల్లవారి అతను లేచి చూసేసరికి ఆమె వెళ్ళి పోయింది.

* * * *

తెల్లవారింది. గూడెం నిద్ర లేచింది. శేఖర్‌కు ఒళ్ళంతా నొప్పులుగా ఉంది. ఎలాగో ఓపిక కూడ గట్టుకొని లేచి కూర్చున్నాడు.

"లేశారా దొరా!" అంటూ దగ్గరగా వచ్చింది ఆమె. సూర్యుని లేత కిరణాలు నేరుగా ఆ గుడిసెలో పడుతున్నాయి. ఆమెను నఖశిఖపర్యంతము పరీక్షించి చూశాడు శేఖర్. సందేహం లేదు. తన ఊహ నిజమే! నోట మాటరాక అచేతనుడై చూస్తూ ఉండి పోయాడు.

"ఏంటిదొరా! మాట్టాడకుండ అయ్యింద్రు?"

....

"గుర్తు పట్టింద్రా దొరా! ఆ రోజు.... మావా! ఇట్రా" అంటూ పిలిచింది.

శేఖర్ ఒడలు భయంతో కంపించి పోతోంది. ఆమె మోములోని చిరునవ్వు అతనికి కంపరం పుట్టిస్తోంది. ఆ దారిలో ఆ ఎలుగుబారిన

పడక [illegible]

ఎడ్ల పందాలలో ఛాంపియన్ పోటీని కనిపెట్టిన శ్రీ వెంకయ్య

ఒక్కొక్క రంగానికి ఒక్కొక్కరు ఎనలేని సేవ చేసి, ఆరంగం చరిత్ర పుటల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారు. అటువంటి వారిలో శ్రీ వెంకయ్యగారొకరు. 1971లో మంత్రిపాలెంలో జరిపించిన ఎడ్ల పోటీల్లో జాక్‌పాట్ పోటీని కనిపెట్టి బంగారు పతకాన్ని. 1986లో విజయవాడలో ఎడ్ల పోటీలను జరిపించి, ఛాంపియన్ ఆఫ ఛాంపియన్ పోటీని ప్రవేశపెట్టి, బంగారు నందిని బహూకరించిన ఘనత శ్రీ వెంకయ్య గారికే దక్కింది.

1984లో విజయవాడలో ఎడ్ల పోటీలు నిర్వహించాలనే ఉత్సాహం కలిగింది– శ్రీ వెంకయ్య గారికి, నాకూ. మేమిద్దరం కలిసి పోలీసు అధికారికి ఆర్డరు యిప్పించమని పిటిషను పెట్టాము. అందుకు పోలీసు అధికారి అంగికరించలేదు. మచిలీపట్నం మీటింగులో ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు గారిని కలుసుకుని మా ఆశయాన్ని విన్నవించుకున్నాము. ఆయన అసెంబ్లీకి నివేదికను పెట్టమని చెప్పారు. వెంటనే ఎడ్ల పోటీలకు పర్మిషను ఇప్పించ మని నివేదికను అసెంబ్లీకి పెట్టాం. ఆ రెండు సంవత్సరాలు మేమిద్దరమూ కృషి చేశాము. మిత్రుడు శ్రీ చలసాని కృష్ణారావు ప్రభృతులు కృషితో ఎడ్ల పోటీలు నిర్వహించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారి పర్మిషను పొంది, 1986లో ఎడ్ల పోటీలు విజయవాడలో జరిపించిన ఘనత శ్రీ వెంకయ్య గారికే దక్కింది.

కృష్ణాజిల్లా, మొవ్వ మండలంలో ఉన్న మంత్రిపాలెం గ్రామ చౌదరి శ్రీ చిగులూరి వెంకట్రామయ్య – లలితాంబ పుణ్య దంపతులకు 1943లో వెలుగు రేఖగా జన్మించారు శ్రీ వెంకయ్యగారు.

1971, 73 సంవత్సరములలో స్వగ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు, లాగుడు, అందాల పోటీలు నిర్వహించి పోటి విజేతలకు ఘనమయిన బహుమతులు యిచ్చి ఖ్యాతి పొందారు వెంకయ్యగారు.

1974, 86 లోనూ విజయవాడలో ఎడ్ల పోటీలు నిర్వహించి, ఎడ్ల పోటి నిర్వహణలో శ్రీ వెంకయ్యగారు ఘనులని పించుకున్నారు. 1986లో విజయవాడలో జరిగిన శ్రీ కాకాని వెంకటరత్నం. మెమోరియల్ రాష్ట్ర ఎడ్ల లాగుడు పోటీలు భారి ఎత్తున జరిపించి, పోటీలను వీడియో కేసెట్టు తీయించడం, మరియూ ఎడ్లపోటీ విజేతలను, రిఫరీలను, రచయితగా నన్నూ ఘనంగా సన్మానం – హోం శాఖా మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావుగారి చేత



శ్రీ చిగులూరి వెంకయ్య

చేయించిన ఘనత శ్రీ వెంకయ్య గారికె దక్కింది. ఆ పోటీల సావనీరును ప్రచురించి అశేష ప్రజానీకం యొక్క ఆదరాభిమానాలు పొందిన శ్రీ వెంకయ్య గారు తన చేతి సొమ్ము కూడా కొంత వరకూ ఖర్చు చేయడం కమిటీ వారికే బాధాకరంగా తోచింది.

–బొజ్జా సత్యనారాయణ

మానవత్వమా! మన్నించు!

చేయదలచారా ఈ ఆటవికులు? అతని మెదడు చురుకుగా వేగంగా పని చేయసాగింది.

"ఆఁ!" అంటూ అటు వచ్చాడు ఒకతను. బలిష్ఠంగా ఉన్నాడు. మోములో మొరటుదనం కొట్టవచ్చినట్లుగా కనపడుతోంది.

"మావా! ఆ రోజు చెప్పానుగా! పట్నంలో ఆ రాత్రి ఒక్కదాన్నయిపోతే నన్ను ఆళ్ల ఇంటికి తీసిక పోయుండని ఆయనే గియన."

"ఓర్నీ! అట్టనా! సెప్పవేందే మరి."

"దండాలు దొరా!"

"ఓస్! సెప్పనీ ఇంకా...."

శేఖర్ ఊపిరి బిగబట్టి వింటున్నాడు, ఆమె నోటి నుండి ఏమి వెలువడుతుందో అని.

"ఇంకేంటే?"

"ఆళ్ల ఇంటికి తీసికెళ్లి బువ్వ పెట్టింగ్రు! పడుకో అని సాప ఇచ్చింగ్రు."

ఆమె మోములో ఎలాంటి భావాలు లేవు. నిర్మలంగా ఉందామోము. బయట ఎవరో పిలవడంతో అతడు వెళ్లి పోయాడు.

"ఆ రోజు నేను చేసిన తప్పిదానికి నన్ను క్షమించు. తీరని ద్రోహం చేసిన నన్ను ఎందుకు రక్షించావు?" అంటూ ఆమె వైపు చూశాడు.

"దాని దేముంది దొరా! తోటి మనిషి కష్టాల్లో ఉంటే సాయం సేసినం" ఆమె మోములో గంభీరం, ప్రశాంతత చోటు చేసికొన్నాయి.

"ఆఁ! అన్నట్లు నీ పేరేంటి?"

"ఆ రోజున అక్కర్లేని పేరు ఇయ్యాలెందుకు దొరా! ఆ రోజున మీ ఇంట్లో నీ ముందున్న మనిసి ఈ మనిసి ఒకటేకదా!"

కొరడాతో కొట్టినట్లయింది శేఖర్‌కి.

"జరిగిపోయిన ఇసయాల గురించి దేనికిగాని వంట్లో ఎలాగుంది దొరా! ఆ పాడు ఎలుగు మీ మీదనే పడాల్నా? అట్ట పడుకోండి. మావను పాలకు తోలుత."

శేఖర్ మంచం మీద నుండి లేచాడు. "ఇక నేను వెళ్తాను." అంటూ బయిటికి వచ్చాడు.

"ఈ నొప్పులతో ఎల్లగలరా దొరా? ఈ రోజుకి ఉండి పోండి."

ఆమె మానవత్వం ముందు అతని చదువు, సంస్కారం సిగ్గుతో తలవంచుకుంది. అతని మనసు ఆవేదనతో ఏదేదో ఆమెకు చెప్పాలని ఆరాటపడుతోంది కాని నోరు పెగలడం లేదు.

"ఏం ఫర్వాలేదు. వెళ్లగలను." అంటూ దగ్గర్లోనే ఉన్న తన వాహనాన్ని సమీపించాడు శేఖర్. అప్రయత్నంగా అతని కనుకొనుకుల్లోకి నీళ్లు జారాయి. చేతులు జోడించి, "ఇక వెళ్లొస్తాను." అంటూ ఆమె దగ్గర సెలవు తీసికొన్నాడు అతను.

పెద్ద శబ్దం చేసికొంటూ వాహనం ముందుకు కదులుతూ ఉంటే ఆ వైపే చూస్తుండి పోయింది ఆమె. □